

## సేవ చేసే భాగ్యం ఏరూపంలో వచ్చినా

# స్వీకరిస్తా..

## హెల్త్ డైరెక్టర్ పదవిలో ఉన్నా లేకున్నా రాబోవు రోజుల్లో మరింత సేవలందిస్తా..



- పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే అదృష్టం కలిగింది..
- మనందరం కలిసి మరో కొత్తగూడెం నిర్మించుకుందాం
- కూడు, గూడు, గుడ్డతో పాటుగా ఆరోగ్యం చాలా ముఖ్యం
- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జీఎస్సార్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల
- పాల్వంచ డీఏవీ స్కూల్‌లో డా.జీఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ గ్రాండ్ సక్సెస్
- భారీగా పాల్గొన్న కేటీపీఎస్ ఉద్యోగులు, కార్మికులు, జర్నలిస్ట్‌లు
- వైద్య సేవలు అందించటానికి యశోద హాస్పిటల్స్ నుండి విచ్చేసిన వైద్య సిబ్బంది

శామ్, ఫిబ్రవరి26(కెరటం ప్రతినిధి)

**సేవ చేసే భాగ్యం ఏరూపంలో వచ్చినా స్వీకరిస్తానని, హెల్త్ డైరెక్టర్ పదవిలో ఉన్నా లేకున్నా రాబోవు రోజుల్లో ఆత్మీయులు, శ్రేయోభిలాషుల సహాయ సహకారాలతో మరింత సేవలందిస్తానని, పుట్టిన గడ్డ రుణం తీర్చుకునే అదృష్టం కలిగిందని, మనందరం కలిసి మరో కొత్తగూడెం నిర్మించుకుందామని, కూడు, గూడు, గుడ్డతో పాటుగా ఆరోగ్యం చాలా ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జీఎస్సార్ ట్రస్ట్ చైర్మన్ డా.గడల అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ ఉద్యోగులకు, కార్మికులకు, కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్ట్ కోసం డా.జీఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాల్వంచలోని డీఏవీ స్కూల్లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ గ్రాండ్ సక్సెస్ అయ్యింది.**

ఈ కార్యక్రమంలో తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డా.గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ కూడు, గూడు, గుడ్డతో పాటుగా ఆరోగ్యం చాలా ముఖ్యమని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆనందమైన కుటుంబాలుగా సమాజంలో మనం ముందుకు వెళ్లగలుగుతామని, దాన్ని దృష్టి లో పెట్టుకొని కేటీపీఎస్ ఉద్యోగులు /కార్మికులు మరియు జర్నలిస్ట్ మిత్రుల కొరకు ఈ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశామని తెలియజేశారు.



కేటీపీఎస్ ఉద్యోగ , కార్మికులతో తనకు మాటల్లో చెప్పలేని ప్రత్యేకమైన అనుబంధం ఉందని, తనపై వారు చూపుతున్న ఆధరణ మరువలేనిదని పేర్కొన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జర్నలిస్ట్‌లు తనకు ఆత్మీయులనీ, కోరోనా సమయంలో వారి సహకారం వెలకట్టలేనిది వ్యాఖ్యానించారు. తనను ఒక కుటుంబ సభ్యుడిగా భావించి, వేసే ప్రతీ అడుగులో అండగా ఉండి, ముందుకి నడిపిస్తున్న జర్నలిస్ట్ మిత్రులకు ఈ రకంగా సేవ చేసుకునే భాగ్యం కలిగినందుకు సంతోషం వ్యక్తం చేశారు. తాను పుట్టి పెరిగిన ప్రాంత ప్రజలకు సేవ చేసుకునే ప్రతి అవకాశాన్ని అదృష్టంగా భావించి ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని, మీ కుటుంబ సభ్యుల్లో ఒకడిగా భావించి ఆశీర్వదించాలని కోరారు.

ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వహణ సహకారం అందించిన హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ యాజమాన్యానికి, హాజరైన సిబ్బందికి, కేటీపీఎస్ కార్మిక సంఘం వారికి, పాల్వంచ-కొత్తగూడెం జర్నలిస్టు సంఘాల నాయకులకు, ప్రతినిధులకూ, ఆప్తులు మిత్రులు, శ్రేయోభలాషులకూ, ట్రస్ట్ ప్రతినిధులకూ, వాలంటీర్ లకు, సహాయ సిబ్బందికి, ఈ కార్యక్రమాన్ని కవరేజ్ అందించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### 2968 మందికి వైద్య సేవలు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో కేటీపీఎస్ ఉద్యోగులు, కార్మికులు, జర్నలిస్ట్ మిత్రుల కోసం డా.జీఎస్సార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాల్వంచ డీఏవీ స్కూల్‌లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో కేటీపీఎస్ ఉద్యోగులు /కార్మికులు మరియు జర్నలిస్ట్ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యశోద హాస్పిటల్ వారి సహకారం నిర్వహించిన హెల్త్ క్యాంప్‌లో 30మంది డాక్టలర్లు, 50. మంది సహాయ సిబ్బంది పాల్గొని 2968 మందికి సేవాలందించగా, వీరిలో 456 మందికి 2డి ఇకో, 698 మందికి ఈసీజీ, 678 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చెయ్యటంతో పాటుగా 298 మందికి రిఫరెన్స్ ఇవ్వటం జరిగింది. ఇందులో జర్నలిస్ట్‌లు 93 మంది కాగా 2893 మంది కేటీపీఎస్ ఉద్యోగులు /కార్మికులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం నిర్వహణ సహకారం అందించిన హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ యాజమాన్యానికి, హాజరైన సిబ్బందికి, ఈ కార్యక్రమాన్ని కవరేజ్ అందించిన మీడియా మిత్రులకు డా.గడల శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ లు పాలకుర్తి వెంకటేశ్వర రావు, కే. శ్రీనివాస్ బాబు, యం. ప్రభాకర్, అసిస్టెంట్ కమాండర్ జంగయ్యతో పాటు పలు ఉద్యోగ సంఘాల నాయకులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు డా. గడల శ్రీనివాసరావుని ఘనంగా సన్మానించారు.





